# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 03 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 49

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# వరదలతో తెలంగాణకు భారీ నష్టం

వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం ప్రకటించారు.

- రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా
- సూర్యాపేటలో పంట నష్టం వివరాలపై ఆరా
- సూర్యాపేటకు తక్షణ సాయం కింద 5కోట్లు
- సూర్యాపేటలో వరదనష్టంపై సమీక్ష
- వరదలపై కేంద్రానికి వివరించామని సిఎం రేవంత్ వెల్లడి





- ప్రజలు, ప్రభుత్వ ఆస్తులకు విపరీతంగా నష్టం
- వరద బాధితులకు తమ ప్రభుత్వం అండ
- రైతులకు ఎకరానికి రూ.10వేలు చొప్పన పరిహారం
- తోణ విపత్తు సాయం కోసం కేంద్రాన్ని అర్థించాం
- విపక్ష బిఆర్ఎస్ బురద రాజకీయాలు చేయడం సరికాదు
- కెటిఆర్ ట్విట్టర్ విమర్శలు సరికాదు
- ఖమ్మంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించిన సిఎం రేవంత్

ఖమ్మం: వరద బాధితులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఖమ్మంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం మంత్రులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంక్షోభ సమయంలో మంత్రులంతా ప్రజల వద్ద ఉండాలని, పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. పంట నష్టం వివరాలు సేకరిస్తున్నాం.. నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి రూ.10వేలు చొప్పున పరిహారం ఇస్తాం. విపత్తులు వచ్చినప్పుడు సాయం చేసేందుకు రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో విపత్తు బృందాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు వరదల వల్ల రాష్ట్రంలో 16 మంది మరణించారు. రూ.5,430 కోట్లు నష్టం జరిగిందని అన్నారు. ఇంతటి విపత్తు గతంలో ఎప్పుడూ జరగలేదని, ఖమ్మం విపరీతంగా నష్టపోయిందని అన్నారు. ప్రజల ఆస్తులతో పాటు, ప్రభుత్వ ఆస్తులను విపరతీంగా నష్టపోయామని అన్నారు. ఈ విపత్తును జాతీయ విప్తతుగా



ప్రకటించాలని అన్నారు. విపత్త నిధి నుంచి సాయం అందించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. ఇకపోతే విపక్షనాయులు బురద రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ప్రజల దగ్గరకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరద బాధితులు సర్వం కోల్పోయారు. వారికి ఆహారం, తాగునీరు, ఔషధాలు అందిస్తున్నాం. ఎక్కడికక్కడ పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశాం. ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరామని సిఎం తెలిపారు. దెబ్బతిన్న రోడ్లు త్వరగా పునరుద్ధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. కష్టాల్లో ఉన్న ప్రజల వద్దకు వెళ్లడం కేసీఆర్ బాధ్యత. ప్రజలకు కష్టం వస్తే ప్రభుత్వం కంటే ముందు ప్రతిపక్ష నేతలే వెళ్తారు. కేటీఆర్ ట్విటర్ ద్వారానే మాట్లాడతారు.




## ప్రజలను ఆదుకోవడంలో శ్రద్ధపెట్టండి




## నేడు పలు జిల్లాలకు వర్షం హెచ్చరిక

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం




## తెలుగు రాష్ట్రాలకు వెంకయ్య సాయం

విపత్తు తనను కలచివేసిందని వెల్లడి

ప్రధాని మోడీకి ఫోన్ చేసి వివరించానని వెల్లడి

ఇక తన వంతు సహకారంగా తన వ్యక్తిగత పెన్షన్ నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 లక్షలు సహాయ చర్యల నిమిత్తం పంపించానని వెంకయ్య నాయుడు తెలిపారు.



## జరగాల్సిన నష్టం జరిగాక సమీక్షలు చేస్తే ఏం లాభం?

**హైదరాబాద్:**సీఎం రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. వరదల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ఆయన స్పందించారు. "రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉందని కేంద్రం ముందే అలర్ట్ చేసింది. అయినా ఎలాంటి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోలేదు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత సమీక్షలు చేస్తే ఏం లాభం?వరదలొస్తే సాయం చేయకుండా ప్రతిపక్షం ఏం చేస్తుందని ప్రశ్నిస్తారా?"అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

**మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలి: హరీశ్‌రావు**

వదరలొస్తే సాయం చేకుండా సీఎం తమపై బురద జల్లుతున్నారని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.

ఖమ్మం వరద సహాయక చర్యల్లో మంత్రులు విఫలమయ్యారని ఆరోపించారు. వాతావరణశాఖ చెప్పినా ముందస్తు చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు పరిహారం, ఖమ్మంలో నష్టపోయిన కుటుంబాలకు రూ.లక్ష చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.

విజయవాడ-హైదరాబాద్ మధ్య

## రవాణా బంద్

560కి పైగా బస్సులను రద్దు చేసిన ఆర్టీసీ

86 రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే వెల్లడి




## హసీనాను బంగ్లాకు అప్పగించాల్సిందే

మరోమారు అక్కు వెళ్లగక్కిన బంగ్లాదేశ్




భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చిచెప్పింది.

## ప్రజలను ఆదుకోవడంలో శ్రద్ధపెట్టండి

**హైదరాబాద్,:** ప్రజలు కష్టాల్లో ఉన్నారని, సహాయక చర్యల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇంట్లో వరద నీరు, కంట్లో ఎడతెగని కన్నీరు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని వాపోయారు. ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు, కూల్చివేతలను ఆపి బాధితులను ఆదుకోవడంపై సంపూర్ణంగా దృష్టి కేంద్రీకరించాలని కోరారు. ఈ మేరకు
ట్వీట్ చేశారు. ఇప్పటికే తక్షణ సహాయ చర్యలు అందలేదని జనం తమ ఆవేదన, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని.. వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాను పునర్దరించాల్సిన చోట వేగంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆహారం, నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అసలే రాష్ట్రం విష జ్వరాలతో విలువిలలాడు తోందన్నారు. వరదల వల్ల మరింత విజృంబిచే ప్రమాదం ఉందని చెప్పారు. అన్ని శాఖలు అప్రమత్తం కావాలని అన్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని.. ఎకరానికి పరూ. 10 వేల నష్టపరిహారం చెల్లించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## నేడు పలు జిల్లాలకు వర్ష హెచ్చరిక

హైదరాబాద్: రాష్ట్రంలోని దాదాపు 11 జిల్లాల్లో మంగళవారం భారీ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించిందని, ఈ క్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రానున్న 24గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలున్నాయన్నారు. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్,
మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల్లో వరద పరిస్థితులు, పునరావాసం, సహాయక చర్యలపై సమీక్షించారు. డీజీపీ జితేందర్, విపత్తుల నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, ÷ర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఈ టెలీకాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కలెక్టర్లు ముందస్తు ప్రణాళిక రూపొందించి.. ఆస్తి, ప్రాణనష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికు గత నాలుగైదు రోజులుగా వానలుపడుతున్నాయని, రానున్న భారీ వర్షాలతో పరిస్థితులు తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. పోలీస్, తదితరశాఖలతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే విషయం జిల్లా కలెక్టర్లే నిర్ణయం తీసుకోవాలన్నారు. స్వర్ణ, కడెం ప్రాజెక్టుల గేట్లను తెరవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సరక్షిత ప్రాంతాలకు తరలించాలని నిర్మల్ కలెక్టర్‌ను ఆదేశించారు. నిర్మల్ జిల్లాకు 31 సభ్యులు, నాలుగు బోట్లు ఉన్న ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని పంపుతున్నామని తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి 20వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని.. నీటి పరిమాణం ఎక్కువైతే పరీవాహక ప్రాంతాల్లో ముందు జాగ్రత చర్యలను చేపట్టాలని సూచించారు. మహారాష్ట్ర పరీవాహక ప్రాంతం నుంచి వచ్చే వరద గురించి తెలుసుకొని జాగ్రత్తలు చేపట్టేందుకు మహారాష్ట్ర అధికారులతో కోఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. కల్వర్టులు, వాగుల వద్ద సంబంధితశాఖల అధికారులతో జాయింట్ టీమ్‌లను ఏర్పాటు చేసి నిఘా ఉంచాలని ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఏ రకమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలని కలెక్టర్లను కోరారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాలు చేసి 24గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి క్రేన్‌లను సైతం సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

## విజయవాడ-హైదరాబాద్ మధ్య రవాణా బంద్

**విజయవాడ**:రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాలను భారీగా వరదలను ముంచెత్తడంతో టీజీఎస్ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణ మధ్య రవాణాకు కీలకమైన హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై పలు చోట్ల భారీగా వరద ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో వెళ్లే బస్సులను రద్దు చేసింది. హైదరాబాద్–విజయవాడ మధ్య 560కి పైగా బస్సులను రద్దు చేస్తూ టీజీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ఖమ్మం జిల్లాలో 160, వరంగల్ జిల్లాలో 150, రంగారెడ్డి జిల్లాలో 70కిపైగా బస్సులను టీజీఎస్ఆర్టీసీ రద్దు చేసింది.కాగా, తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో 86 రైళ్లను రద్దు చేసినట్లుగా దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. వీటితో పాటు 70కి పైగా రైళ్లను దారి మళ్లించినట్లు తెలిపింది. రద్దయిన రైళ్లలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయని ఎస్‌సీఆర్ వెల్లడించింది. పలు ప్యాసింజర్ రైళ్లను కూడా రద్దుచేసినట్లు తెలిపింది. మరికొన్నింటిని
పాక్షికంగా రద్దుచేశామని అధికారులు పేర్కొన్నారు. కాజీపేట–డోర్నకల్–కాజీపేట, డోర్నకల్–విజయవాడ–డోర్నకల్, విజయవాడ–గుంటూరు–విజయవాడ రైళ్లను రద్దు చేయగా, ఢిల్లీ–సెంట్రల్ చెన్నై, దానాపూర్–బెంగళూరు రైళ్లను దారి మళ్లించారు. అదేవిధంగా రాయపురం–పటేల్ నగర్, హజ్రత్ నిజాముద్దీన్–రేణిగుంట రైళ్లను మరోమార్గంలో మళ్లించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను భారీ వర్షాలు ముంచెత్తాయి. దీంతో ఎక్కడ చూసిన వాగులు, వంకలు పోటెత్తాయి. వర్షాలు, వరదల కారణంగా దక్షిణ మధ్య రైల్వే 86 రైళ్లను రద్దు చేసింది. మరో 70కి పైగా రైళ్లను దారి మళ్లించింది. రద్దయిన రైళ్లలో సూపర్‌ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయని ఎస్‌సీఆర్ వెల్లడించింది. పలు ప్యాసింజర్ రైళ్లను కూడా రద్దుచేసినట్లు తెలిపింది. మరికొన్నింటిని పాక్షికంగా రద్దుచేశామని అధికారులు పేర్కొన్నారు.

## హసీనాను బంగ్లాకు అప్పగించాల్సిందే

**ఢాకా:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్‌ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తంచేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించారు. మా న్యాయవ్యవస్థ తలుచుకుంటే ఆమెను ఎలాగైనా తిరిగి తీసుకురావడానికి ప్రయత్నిస్తాము. మనకు భారత్‌తో వివిధ ఒప్పందాలు, చట్టపరమైన పక్రియలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హసీనా భారత్‌లో ఎక్కడ తలదాచుకున్నారనే విషయం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి తెలుసా అని మీడియా ప్రశ్నించడంతో 'ఆ విషయం భారత్‌ను అడగండి' అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.
హసీనా ప్రభుత్వం చేపట్టిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టడంతో ఆమె దేశం వదిలి పారిపోయి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే బంగ్లాదేశ్ హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్‌పోర్ట్‌లను రద్దు చేసింది. భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) ఇప్పటికే తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రూల్ ఇస్లాం ఆలంగీర్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్‌లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బీఎన్‌పీ కోరుకుంటోందని ఆయన తెలిపారు.
హసీనా హయాంలో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ పలువురు ఫిర్యాదులు చేశారు. దీంతో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతో పాటు మాజీ మంత్రులు, అనుచరులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు. వీటిలో 44 హత్య కేసులు, మారణహోమానికి సంబంధించి ఏడు కేసులతో పాటు బీఎన్‌పీ పార్టీ ఊరేగింపు సమయంలో చోటుచేసుకున్న ఘర్షణలో
ఆమెపై దాడి కేసు నమోదయ్యింది.

## తెలుగు రాష్ట్రాలకు వెంకయ్య సాయం

**అమరావతి,:** తెలుగు రాష్ట్రాలలో వరద కష్టాలపై భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు విచారం వ్యక్తం చేశారు. తనకు వచ్చే పెన్షన్ నుంచి రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సహాయ నిధికి భారీ విరాళం ప్రకటించారు. తన కుమారుడు, కుమార్తె తరఫున కూడా విరాళం ప్రకటించారాయన. వ్యక్తిగతంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రూ. 5 లక్షలు చొప్పున సహాయం ప్రకటించగా.. తన కుమారుడు, తరఫున రూ. 2.5 చొప్పున రెండు రాష్ట్రాలకు సహాయం ప్రకటించారు. ఇదే విషయమైన మీడియాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు.. కుండ పోత వర్షాలు, ఉధృతమైన వరదలతో తెలుగు రాష్ట్రాల్లో వాటిల్లుతున్న నష్టం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఫోన్ చేసి ప్రస్తుత పరిస్థితిని వివరించి, వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశానన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఇప్పటికే మాట్లాడానని, అక్కడి ప్రభుత్వాల యంత్రాంగాలతో, కేంద్ర అధికారులు టచ్‌లో ఉన్నారని ప్రధానమంత్రి చెప్పారన్నారు. రెండు రాష్ట్రాలకు తగిన సహాయ సహకారాలు అందజేస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారన్నారు. ఇక తన వంతు సహకారంగా తన వ్యక్తిగత పెన్షన్ నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 5 లక్షలు సహాయ చర్యల నిమిత్తం పంపించానని వెంకయ్య నాయుడు తెలిపారు. ఈ కష్టకాలంలో ఇబ్బందుల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వెంకయ్య నాయుడు విజ్ఞప్తి చేశారు. యువత కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహాయక చర్యల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వెంకయ్య నాయుడు కుమారుడు ముప్పవరపు హర్షవర్ధన్ నిర్వహిస్తున్న ముప్పవరపు ఫౌండేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు. ఆయన కూతురు దీపా వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వర్ణ భారత్ ట్రస్ట్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ 2.5 లక్షలు అందజేశారు.

# ప్రకృతి విలయంపై కళ్లు తెరవాలి!



ఐదారేళ్ల కోసారి ప్రకృతి విలయం సృష్టిస్తోంది. చార్‌ధామ్ తరవాత వయనాడ్..ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో విలయం చూస్తుంటే...మనలో కించిత్ మార్పు కూడా కానరావడం లేదు. ప్రకృతి విధ్వంసంపై ఎవరూ మాట్లాడడం లేదు. ప్రజలు కూడా ఎందుకు ఇలా జరుగుతుందో అన్న బాధలేదు. ప్రకృతిని మరమంతా విద్వంసం చేస్తున్నాం. చెరవులను వదలకుండా వెంటచర్లు వేశారు. నదీతీర ప్రాంతాలను ధ్వంసం చేశారు. అలాగే చెట్టూచేమలను ధ్వంసం చేశాం. కొండలు గుట్టలు ధ్వంసం చేశాం. ఇవన్నీ మనం చేశామా అని చాలామంది ఆశ్చర్య పోవచ్చు. కానీ పచ్చి నిజమని ప్రకృతి మనలను పదేపదే హెచ్చరిస్తోంది. తన ప్రతాపం చూపుతోంది. ఆయినా మానం మారడం లేదు. తెలంగాణలో హైడ్రాతో ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెరువులను ఆక్రమించిన వారి భరతం పడుతోంది. దీనిపైనా అక్కసు వెళ్లగక్కుతున్నారు. చెరువులను అక్రమించిన పేదలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి, అక్బరుద్దీన్, కెటిఆర్ లాంటి వారి జోలికి వెళ్లవద్దని కోరుతున్నారు. ధనవంతులైన ప్రజలు మాత్రం చట్ట ప్రకారం ఇళ్లు కొనుగోళ్లు చేస్తూ ప్రభుత్వానికి పైసా కూడా తక్కువ కాకుండా పన్నుల కడుతున్నారు. ఈ క్రమంలో మనమంతా చెరువుల పునరుద్దరణకు పూనుకోవాలి. ప్రకృతి విలయానికి కారణమవుతున్న ఇసుక దోపిడీని అరికట్టాలి. కొండలు గుట్టలు ధ్వంసం చేయడం ఆపాలి. చెట్లను, అడవులను నరకుండా చూడాలి. ఇదంతా కూడా ప్రజలే చేయాలి. వారే స్వయంగా రంగంలోకి దిగాలి. తమ వనరులను పేదలైన నాయకులు దోచుకోకుండా చూసుకోవాలి. లేకుంటే ప్రస్తుతం వయనాడ్, ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతన్న ప్రకృతి విలయం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలు వణికి పోతున్నాయి. కనివినీ ఎరుగని రీతిలో గత రెండు రోజులుగా వర్షాలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు వర్షాలకు అతలాకుతలం అవవుతున్నాయి. జనజీవనం స్తంభించింది. కాలనీలకు కాలనీలే వరద నీటిలో చిక్కుకుపోతున్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా, నిజామాబాద్ తదితర జిల్లాల్లో పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. నదులు, ఏరులు, వాగులన్నీ పొంగి పొర్లుతున్నాయి. దీంతో ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియక జనం బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. కొన్ని ప్రాంతాల వాసులు పూర్తిగా పునరావాస కేంద్రాలకు చేరారు. సమయానికి ఆహారం, నీరు, నిద్ర అన్నీ కరువై అలమటిస్తున్నారు. ఊళ్లన్నీ చెరువులుగా మారాయి. చెరువులు తెగిపోయాయి. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో జలవిలయం ప్రకంపనలు సృష్టిస్తోంది. వరద నీటి ఉధృతితో పలు పట్టణాల్లోని కాలనీల్లోని పలు ఇళ్లు నీట మునిగాయి. ప్రజలు ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. పలు ప్రాంతాలకు రాకపోకలు స్తంభించాయి. రైళ్లు రద్దు కావడంతోపాటు ఆర్టీసీ బస్సులను కూడా నిలిపివేశారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు పలుచోట్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. విజయవాడ జలదిగ్బంధంలో ఉండిపోయింది. ఖమ్మం జిల్లా బాగా దెబ్బతింది. ఇప్పటికే ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఖమ్మం జిల్లాలో వాగులో పడి ఓ తండ్రీ కూతురు కొట్టుకు పోయారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. కేసముద్రం– ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్ పూర్తిగా ధ్వంసమైంది. కేసముద్రం రైల్వేస్టేషన్‌లో పలు రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికులకు పోలీసులు అల్పాహారం, నీరు అందించారు. ఈ రైల్వే ట్రాక్ పూర్తిస్థాయిలో దెబ్బతింది. రైల్వే ట్రాక్ కింద ఉండే కంకర మొత్తం వరదకు కొట్టుకుపోయింది. దీంతో విజయవాడ–కాజీపేట మార్గంలో పలు రైళ్లు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు 24 రైళ్లను నిలిపివేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్ లైన్‌ను ఏర్పాటు చేసింది. రైల్వే
అధికారులు కేసముద్రం– ఇంటికన్నె మార్గంలోని రైల్వే ట్రాక్‌ను పునరుద్ధరిస్తున్నారు. రైల్వేకు సంబంధించిన ట్రాక్‌లు కొట్టుకుపోవడంతో రైళ్ల రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. కాజీపేట, రాయనపాడులో ట్రాక్‌లు తెగిపోవడం రైళ్లు నిలిపివేశారు. 80 రైళ్లు రద్దు, మరో 48 రైళ్లను దారి మళ్లించారు. హైదరాబాద్ –విజయవాడ రూట్‌లోనే అత్యధిక రైళ్లు రద్దయ్యాయి. పలు ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. కుండపోత వర్షాలతో ఏపీ అతలాకుతలం అయింది. మరో 24 గంటల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్, మూడు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. తీరం వెంబడి 45 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోవైపు, విజయవాడలోని సింగ్ నగర్ లో పరిస్థితి దారుణంగా ఉంది. వరద దాటే ప్రయత్నం చేసిన ఓ మహిళ నీటిని దాటుతూ గుండెపోటుతో మృతి చెందింది. మొత్తం జలమయం కావడంతో సింగ్ నగర్ లో జనజీవనం స్తంభించింది. సింహాద్రి, మచిలీపట్నం, గౌతమి, సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్, గంగా–కావేరి, చార్మినార్, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయాయి. ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసింది. వాయుగుండం తీరం దాటినప్పటికీ వర్షాలు వీడలేదు. తెలంగాణను శనివారం కూడా భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఏపీలో వర్షాలు కొద్దిగా తగ్గుముఖం పట్టినప్పటికీ గత రెండ్రోజులుగా కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పరవళు తొక్కుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా ఐతవరం వద్ద రోడ్డుపైకి వరద నీరు రావడంతో ప్రయాణాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాంతో, విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు. వరంగల్ వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో ఇప్పటికే రైళ్లు నిలిచిపోయాయి. అటు రైళ్లలో వెళ్లే మార్గం లేక, ఇటు బస్సులు కూడా నడవక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలు కూడా నిలిచిపోగా ఆర్టీసీ బస్సులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు విజయవాడ బస్టాండ్ లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నష్టం అంచనా ఎంతన్నది ఇప్పుడే చెప్పలేం. కొన్నిరోజులు పోతే నష్టం అంచనా వేయగలం. ఇలాంటి ప్రకృతి విపత్తుల మనవల్లనే అని మనం తెలుసుకోవాలి. జాగ్రత్తగా ఉండాలి.

## వరదబాధితులకు తక్షణ ఆహారం,నీరు

**అమరావతి:** ఏపీలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. గ్రామాల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వరద నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం.. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. వరద ముంపుకు గురైన గ్రామాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, నీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం డ్రోన్లను ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రోన్ల ద్వారా ఆహారాన్ని సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది.
లోతట్టు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన వారికి డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు అందించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో డ్రోన్‌లను అధికారులు పరిశీలించారు. అలాగే ఫుడ్ బాస్కెట్స్ తీసుకెళ్లే విధానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ డెలివరీ విధానాన్ని సీఎంకు ఐ అండ్ ఐ సెక్రటరీ సురేష్ కుమార్ వివరించారు. 8 నుంచి10 కేజీల వరకు ఫుడ్, మెడిసిన్, నీటిని డ్రోన్ల సరఫరా చేయొచ్చని సురేష్ కుమార్ తెలిపారు. డ్రోన్ల ద్వారా ఫుడ్ సరఫరాపై సుముఖత వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు ఎన్ని వీలుంటే అన్ని ఫుడ్ డెలివరీ డ్రోన్లను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. వరద సహాయ చర్యల కోసం నేవీ హెలీకాప్టర్లు రంగంలోకి దిగాయి. ఇప్పటి వరకు నేవీ నుంచి మూడు హెలీకాప్టర్లు వచ్చాయి. హకింగ్‌పేట ఎయిర్ బేస్ నుంచి మరో నాలుగు హెలీకాప్టర్లు బయలుదేరాయి. వరద ముంపు ప్రాంతాల్లో హెలీ కాప్టర్ల ద్వారా ఆహారం, మంచినీరు సరఫరాకు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటి వరకు 2,97,500 మందికి ఆహారం, మంచినీరు అందజేశారు. నిరాశ్రయుల కోసం విజయవాడ నగరంలో 78 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. కృష్ణా జిల్లా వ్యాప్తంగా 17 చోట్ల రోడ్లు తెగిపోయాయి. దీంతో అధికార యంత్రాంగం పునరుద్ధరణకు చర్యలు చేపట్టింది. ప్రకాశం బ్యారేజీ నుంచి ప్రస్తుతం 11,41,276 క్యూసెక్కుల ప్రవాహం వచ్చిచేరుతోంది. వరద బాధితులకు ఆహారం, మంచినీరు పంపిణీ కార్యక్రమాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నిమగ్నమయ్యాయి. మరోవైపు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు వరద సహాయ చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలిస్తున్నారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి నారా లోకేశ్ తాజా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

## విజయవాడ వరద ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన



**అమరావతి:** విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన ముగిసింది. సోమవారం ఉదయం నుంచి ముంపు ప్రాంతాల్లో సుమారు నాలుగు గంటల పాటు నిర్విరామంగా సీఎం పర్యటించారు. యనమలకుదురు, పటమట, రామలింగేశ్వర నగర్, జక్కంపూడి, భవానీపురం తదితర ప్రాంతాల్లో సీఎం పర్యటించి బాధితులతో మాట్లాడారు. ప్రకాశం బ్యారేజీ దిగువ లోతట్టు ప్రాంతాలు, ఎగువ ప్రాంతాల్లోనూ పర్యటించారు. వాహనం వెళ్లగలిగినంత దూరం అందులో.. మిగిలిన చోట్ల కాలినడక వెళ్లారు. కొన్నిచోట్ల మోకాలి లోతు నీటిలోనూ నడుచుకుంటూ వెళ్లారు. బురదలో కాలినడకనే తన పర్యటనను కొనసాగించారు. మరింత ఎక్కువ నీరు ఉన్న ప్రాంతాల్లో బోటు ద్వారా బాధితుల వద్దకు చేరుకుని వారితో స్వయంగా మాట్లాడి కష్టాలు తెలుసుకున్నారు. బాధితులు చెప్పే ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం ఆదుకుంటుందని.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజల్లో భరోసా కల్పించారు.



# వరదలతో తెలంగాణకు భారీ నష్టం

**సూర్యాపేట:** రాష్ట్రంలో రూ. 5 వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్షణమే కేంద్రం రూ. 2 వేల కోట్లు కేటాయించాలని కోరామని పేర్కొన్నారు. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీని ఆహ్వానించామని సీఎం చెప్పారు.
ఖమ్మం జిల్లాకు వెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. సూర్యాపేట జిల్లాలో కాసేపు ఆగారు. జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. నష్టానికి సంబంధించి ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టంపైన ముఖ్యమంత్రి ఆరా తీశారు. సూర్యాపేట జిల్లాలో 30 సెం.మీ. అతి భారీ వర్షం కురిసిందన్నారు. అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉన్నారని తెలిపారు. పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారు. మంత్రులు, ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారని సీఎం పేర్కొన్నారు. ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీకి వివరించి సాయం కోరినట్లు సీఎం తెలిపారు. వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం, పశువులు చనిపోతే రూ. 50 వేల సాయం, పంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి రూ. 10 వేల సాయం, ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని సీఎం ప్రకటించారు. సూర్యాపేట కలెక్టర్‌కు తక్షణ సాయంగా రూ. 5 కోట్లు కేటాయిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్లకు నిర్ణయాధికారం ఇచ్చామన్నారు. వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలని, రాజకీయాలకు ఇది సమయం కాదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోతగా పడుతున్న వానలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సహాయక చర్యలను ముమ్మరం చేసింది. సహాయక చర్యల్లో సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా 30 సెం మీ వర్షం కురిసిందని అన్నారు. జిల్లాలో ఇద్దరు దుర్మరణం చెందగా 21 చెరువులు కట్టలు తెగాయని తెలిపారు. సాగర్ ఎడమ కాలువకు గండి పడటంతో 15 గ్రామాలకు వరద పొటెత్తిందని అన్నారు. 450 మంది నిరాశ్రయులను పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు.వరద ఉధృతికి 7 పక్కా ఇళ్లు కూలిపోయాయని, 33 ఇళ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. విపత్కర సమయంలో అధికారులు చక్కగా పనిచేశారని అన్నారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిస్థితులపై సహాయం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. జిల్లాలో 20 వేల ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 10వేల చొప్పున పంట నష్ట పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇళ్లు కూలిన నిరాశ్రయులకు ఇందిరమ్మ ఇళ్లు, పీఎం నివాస్ యోజన కింద
ఇళ్లను కట్టిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితుల్లో అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడానికి సూర్యాపేట కలెక్టర్‌కు రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. వర్షం ఇబ్బందులపై అమెరికాలో ఒకాయన ట్విట్టర్‌లో.. ఇంకొకరు ఫామ్ హౌస్‌లో ఉండి మరొకరు బురద రాజకీయాలు చేయొద్దు అని హితవు పలికారు. విపత్కర సమయంలో ప్రతి ఒక్కరూ సాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# స్కిన్ కేర్‌తో.. కొరియన్ గ్లాసీ లుక్ సొంతం చేసుకోండి..!







కొరియన్ సినిమాలు, సిరీస్‌లు అంటే యువతలో మంచి క్రేజ్ ఉంటుంది. ఇక కొరియన్ అమ్మాయిల అందానికి ఎట్రాక్ట్ అవ్వనివారుండరు. అమ్మాయిలందరికీ.. కొరియన్ భామల్లా గ్లాసీ స్కిన్ సీక్రెట్‌తో మెరిసిపోవాలని కోరుకుంటారు. కొరియన్స్‌లా మృదువైన, స్పాట్‌లెస్ బ్యూటీ పొందడానికి స్కిన్‌కేర్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అందాన్ని సంరక్షించుకోవడానికి.. కొరియన్స్ ఎలాంటి స్కిన్‌కేర్ పాటిస్తారో ఈ స్టోరీలో చూద్దాం.?

బియ్యం కడిగిన నీళ్లు.. మనం ముఖం శుభ్రం చేసుకోవడానికి ఫేస్‌వాష్‌లు, రకరకాల సబ్బులు వాడుతుంటాం. కాని కొరియన్ అమ్మాయిలు మాత్రం రైస్ వాటర్‌ను ఫేస్ వాష్‌గా వాడుతుంటారు. రైస్‌వాటర్ చర్మాన్ని ఎక్కువకాలం హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇది న్యాచురల్ క్లెన్సర్‌లా పనిచేస్తుంది. మీరు రైస్ వాటర్ తయారు చేసుకోవడానికి, ఒక కప్పు నీటిలో ఒక చెంచా బియ్యం వేసి అరగంట నాననివ్వాలి. ఆ తర్వాతా నీటిని వడకట్టి ముఖం శుభ్రం చేసుకోండి. ఈ నీటిని ఫేస్‌వాష్‌గా ఉపయోగిస్తే.. ముఖం తేమగా, హైడ్రేట్‌గా ఉంటుంది.

గ్రీన్‌టీ.. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడమే కాకుండా చర్మాన్ని డిటాక్సిఫై చేస్తుంది. గ్లాస్ నీటిలో రెండు టీ స్పూన్ల గ్రీన్ టీ పొడి వేసి మరిగించి చల్లారనివ్వాలి. దీన్ని బ్రిడ్జ్ ఐస్ క్యూబ్ ట్రేలో పోసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఈ ఐస్ క్యూబ్స్‌తో చర్మంపై బాగా మసాజ్ చేస్తే రంధ్రాలు తెరుచుకుని అందులోని మలినాలు విడుదలవుతాయి. ఇది కళ్లు, ముఖం వాపులు తగ్గి చర్మం కాంతివంతంగా, మెరిసిపోతుంది.?





తేనె, నిమ్మరసం మాస్క్.. నిమ్మరసం, తేనె మాస్క్.. చర్మంపై పేరుకున్న మలినాలను, వ్యర్థ పదార్థాలను తొలగిస్తుంది. తేనె చర్మానికి తేమనందిస్తుంది. నిమ్మరసం టాన్ తొలగించి, స్కిన్ టోన్ లైట్ చేస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల నిమ్మరసంలో ఒక టేబుల్ స్పూన్ తేనె కలపాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి.. 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మృదువుగా మర్దన చేయండి. ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. వారానికి రెండు సార్లు ఈ ప్యాక్ అప్లై చేస్తే.. మృదువైన, ప్రకాశవంతమైన చర్మం మీ సొంతం అవుతుంది.

గ్లోయింగ్ స్కిన్.. కొరియన్ మహిళలు తమ చర్మాన్ని మృదువుగా, ప్రకాశవంతంగా ఉంచుకోవడానికి పెరుగును ఎక్కువగా ఉపయోగిస్తారు. చర్మ సంరక్షణలో పెరుగు చాలా ముఖ్యమైన భాగం. పావు టేబుల్ స్పూన్ కస్తూరి పసుపులో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు కలపండి. తర్వాత మృదువుగా మసాజ్ చేసి చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది పొడి చర్మం ఉన్నవారి సహాయపడుతుంది. పెరుగు చర్మాన్ని హైడ్రేట్‌గా, తేమగా ఉంచుతుంది.

బంగాళదుంప.. స్కిన్ కేర్, ఫేస్ కేర్ అని చెప్పినప్పుడు మన దృష్టి అంతా ముఖంపైనే ఉంటుంది తప్ప కళ్ల గురించి పెద్దగా ఆలోచించం. బంగాళదుంపను తొక్క తీసి.. సన్న ముక్కలుగా కట్ చేయండి. వీటిని కళ్లపై ఉంచి రెస్ట్ తీసుకోండి. ఇలా చేస్తే.. కళ్లు రిలాక్స్ అవుతాయి, డార్క్‌సర్కిల్స్ దూరం అవుతాయి.

నైట్ మాస్క్.. కొరియన్లు.. రాత్రిపూట నిద్రపోయే ముందు ముఖాన్ని శుభ్రం చేసుకుని.. ఆలోవెరా జెల్‌ను అప్లై చేసుకుంటారు. ఆ మరిసటి రోజు చల్లటి నీళ్లతో ముఖం శుభ్రం చేసుకుంటారు. ఈ స్కిన్‌కేర్ చర్మ గాయాలు, నల్ల మచ్చలు, దురదలు, చర్మం సమస్యలను నయం అవుతాయి. కలబంద చర్మానికి పోషణ అందిస్తుంది.

షీట్‌మాస్క్.. కొరియన్ మహిళల చర్మ సంరక్షణలో షీట్ మాస్క్‌లకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ షీట్ మాస్క్‌లు చర్మం పొడిబారకుండా చేస్తాయి, చర్మాన్ని ఎల్లవేళలా హైడ్రేట్‌గా ఉంచుతాయి. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ షీట్ మాస్క్‌లు చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి చర్మానికి తేమనందించి, మృదువుగా మారుస్తాయి.

ఇంట్లోనే లిప్‌బామ్.. ఇలా తయారు చేసేయండి..!గమనిక: నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.





## ఈ పాలు రోజూ తాగితే..









ఈ పాలు రోజూ తాగితే.. బరువు తగ్గడమే కాదు ఎముకలు బలంగా ఉంటాయ్..! ఈ మధ్యకాలంలో మొక్కల ఆధారిత ఆహారం బాగా ప్రాచుర్యం పొందింది. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారు, జంతు ప్రేమికులు.. ఆవు, గేదె పాలు, గుడ్లు వంటి జంతు ఉత్పత్తులకు దూరంగా ఉంటున్నారు. ఆవు, గేదె పాలకు బదులుగా.. సోయా పాలు, బాదం మిల్క్, కొబ్బరి పాలు తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువమంది బాదం పాలను ఇష్టపడుతుంటారు. బాదం పోషకాల స్టోర్ హౌస్. దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి, లాక్టోస్ ఫ్రీ. బాదం పాలు రోజూ తాగితే.. ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో ఈ స్టోరీలో చూద్దాం.

కాల్షియం రిచ్.. బాదం పాలలో కాల్షియం మెండుగా ఉంటుంది. ఇది రోజువారీ అవసరాలలో 37% వరకు అందిస్తుంది. ఇది సాధారణ పాల కంటే కూడా ఎక్కువ.

బాదంలో విటమిన్ డి కూడా సమృద్ధిగా ఉంటుంది. విటమిన డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. విటమిన్ డి, కాల్షియం ఎమకలు, దంతాలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. మెగ్నీయం మెండుగా.. బాదం పాలలో మెగ్నీషియం కూడా అధికంగా ఉంటుంది. . మెగ్నీషియం కండరాల పనితీరు, రక్తంలో చక్కెర నియంత్రణ, హైపర్‌టెన్షన్ కంట్రోల్ చేయడానికి, ఎముక, ప్రొటీన్, ఏర్పడటానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. బాదం పాలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీనిలో ఆరోగ్యకరమైన, అసంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇది దీర్ఘకాలంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బాదం పాలు కాఫీ మరియు టీలకు కూడా గొప్ప ప్రత్యామ్నాయం. బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. బాదం పాలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను అంతగా పెంచదు. ఈ పాలలో కార్బోహైడ్రేట్లు ఉండవు, ఇది రక్తంలో చక్కెర, ఎనర్జీ స్పైక్‌లకు తగ్గిస్తుంది. బాదంలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్, పీసీఓఎస్‌తో బాధపడేవారు బాదం పాలు తాగితే మంచిదని నిపుణులు అంటున్నారు.యాంటీఆక్సిడెంట్ రిచ్.. బాదం పాలలో విటమిన్ ఇ మెండుగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పని చేస్తుంది. ఇది శరీర కణాలు ఫ్రీ రాడికల్స్ కారణంగా దెబ్బతినకుండా రక్షిస్తాయి. రోగనిరోధక శక్తినీ మెరుగుపరుస్తుంది.

## పరగడపున వెల్లుల్లి తింటే



బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటించాలి. అందులో ఒకటి వెల్లుల్లి తినడం. బరువు తగ్గడమనేది చాలా ముఖ్యం. అదే విధంగా బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించడం కూడా కష్టమైన పని. ఎంతో కష్టపడితేనే బెల్లీని తగ్గించుకోవచ్చు. ప్రతి ఒక్కరికి బరువు తగ్గించే జర్నీలో ఫుడ్, వర్కౌట్ కీ రోల్ పోషిస్తాయి. 70 శాతం ఆహారంతో, 30 శాతం వర్కౌట్‌ని బరువు తగ్గించుకోవచ్చు. అలాంటి బరువు తగ్గించే పదార్థాల్లో వెల్లుల్లి కూడా ఒకటి.వెల్లుల్లితో బెనిఫిట్స్.. వెల్లుల్లి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఇది రక్తనాళాల్లో సజావుగా రక్త సరఫరా చేస్తుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. రక్తనాళాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, మాంగనీస్ వంటి పోషకాలు ఉన్నాయి. కాబట్టి, వెల్లుల్లిని తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గడంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

వెల్లుల్లిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకుంటే అధిక బరువు తగ్గుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది ఎన్నో ప్రయత్నాలు చేసి విసిగిపోతే.. ఈ టిప్ ఫాలో అవ్వండి. దీని కోసం పరగడపున వెల్లుల్లి తీసుకోవాలి. దీని వల్ల బాడీ ఫ్యాట్ తగ్గుతుంది. మీ శక్తి స్థాయిని పెంచి అదనపు కేలరీలని తగ్గిస్తుంది.

జీవక్రియ.. వెల్లుల్లిలోని పోషకాలు జీవక్రియని పెంచుతాయి. దీంతో బరువు తగ్గడం ఈజీ అవుతుంది. వెల్లుల్లిని ఖాళీ కడుపుతో తీసుకుంటే, అది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. అతిగా తినకుండా చూస్తుంది. ఈ రెండు బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఇలా వెల్లుల్లి తినడం వల్ల అతిగా తినే అలవాటు కూడా దూరమవుతుంది.



## వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్..









వర్షాకాలం వచ్చిందంటే చాలు.. చాలా మంది స్పైసీ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. కానీ, నిజానికి ఇది మంచిదేనా పూర్తి వివరాలు తెలుసుకోండి. వర్షాకాలంలో స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తింటున్నారా.. ఈ సమస్యలు తప్పవు..

స్పైసీ ఫుడ్ ఆరోగ్యానికి అంత మంచిది కాదని చెబుతారు. మన ఇండియా ఫుడ్‌లో ఉప్పు, పులుపు, కారం ఉండాలనుకుంటాం. ముఖ్యంగా ఘాటైన మసాలా దినుసుల సువాసన వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. నాలుకని ఆహ్లాదపరుస్తుంది. ఇండియాలో చాలా మంది మసాలా, కారాన్ని ఎక్కువగా తింటారు. ఇవి ఆరోగ్యానికి అంత మంచిది కాదు. దీని వల్ల నష్టాలు ఏంటో తెలుసుకోండి.

గుండెకి.. గుండె సమస్యలు ఇటీవల కాలంలో చాలా ఎక్కువయ్యాయి. గుండె సమస్యల్ని తగ్గించడానికి మన లైఫ్‌స్టైల్ కీ రోల్ పోషిస్తుంది. హైబీపి, హై కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేస్తాయి. ఇలాంటి కారణాలు ప్రమాదకరమైన గుండెపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఉప్పగా ఉండే ఆహారాలు రక్తపోటుపై ఎఫెక్టివ్ ప్రభావాలను చూపుతాయని అనేక అధ్యయనాలు చూపించినప్పటికీ, మరిన్ని అధ్యయనాలు అవసరం. అలాగే స్పైసీ ఫుడ్స్ కొలెస్ట్రాల్‌కి మంచివని చెబుతారు.

జీవక్రియ.. మీరు తీసుకునే ఆహారాలు జీవక్రియని ఎఫెక్ట్ చేస్తాయి. మీరు తీసుకునే ఫుడ్స్, డ్రింక్స్ శక్తిగా మారుతుంది. మీ మెటబాలిజం ఎంత ఎక్కువైతే అంత ఎక్కువ శక్తి ఉంటుంది. మసాలా ఫుడ్స్ జీవక్రియని పెంచుతాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది. అదే విధంగా, ఇది రోజంతా కేలరీలను తినడాన్ని తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యం.. అయితే, ఉప్పు, స్పైసీ ఫుడ్స్ గట్ హెల్త్‌కి మంచివని చెబుతారు. నిజానికీ, కాలేయంలో చాలా బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు ఉంటాయి. సమతుల ఆహారం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీని, జీర్ణక్రియని బ్యాలెన్స్ చేయొచ్చు. స్పైసీ ఫుడ్స్ గట్‌లోని చెడు బ్యాక్టీరియా తగ్గించి మంచి బ్యాక్టీరియాని పెంచుతాయి. నొప్పి నివారిణి.. అవును, స్పైసీ ఫుడ్స్ నొప్పి నివారిణిగా పనిచేస్తాయి. అధ్యయనాల ప్రకారం, స్పైసీ ఫుడ్స్ ఆస్టియో ఆర్థరైటిస్, డయాబెటిస్ ఉన్నవారిలో నొప్పిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. స్పైసీ ఫుడ్స్ తీసుకోవడం ఇష్టమే అయినప్పటికీ, దీని వల్ల ఆరోగ్యానికి అంత మంచిది కాదని గుర్తుంచుకోండి. ఇన్‌ఫ్లమేటరీ ప్రేగు వ్యాధి ఉన్న వారు స్పైసీ ఫుడ్స్ తింటే సమస్యలొస్తాయి. దీని వల్ల గుండెల్లో మంట, అతిసారం, వికారం, కడుపునొప్పి సహా కొన్ని ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.



# నీలాంటి నాయకుడు ప్రజలకు అవసరం

## తమ్ముడికి అన్న చిరంజీవి జన్మదిన శుభాకాంక్షలు



మైలురాళ్లు దాటాలని కోరుకుంటున్నట్లు బాబు విషెస్
ప్రజలకు ఈరోజుల్లో పవన్‌కల్యాణ్ లాంటి నాయకుడు కావాలని చిరంజీవి అన్నారు. నేడు పవన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఓ ప్రత్యేక ఫొటోను షేర్ చేశారు.

మా పవర్ స్టార్‌కు శుభాకాంక్షలు.. బాబాయ్ పుట్టినరోజున అబ్బాయ్ విషెస్..'కల్యాణ్ బాబు.. ప్రతీ సంవత్సరం నీకు పుట్టినరోజు వస్తుంటుంది. కానీ, ఈ పుట్టినరోజు మరీ ప్రత్యేకం. ఆంధ్ర ప్రజానీకానికి కావలసిన సమయంలో కావాల్సిన నాయకుడు వాళ్ల జీవితంలో పెను మార్పులు తీసుకురావడానికి వాళ్ల ఇంటి పెద్ద బిడ్డగా వచ్చాడు. రాజకీయాల్లో నీతి, నిజాయితీ, నిలకడ, నిబద్ధత కలిగిన ఒక నాయకుడిగా నిన్ను వాళ్ల జీవితాల్లోకి ఆహ్వానించారు. గుండెల్లో స్థానం ఇచ్చారు. అది సుస్థిరం. ఈ రోజుల్లో నీలాంటి నాయకుడు కావాలి, రావాలి. అద్భుతాలు జరగాలి. అది నువ్వు మాత్రమే చేయగలవు, చేస్తావనే నమ్మకం నాతో పాటు ఆంధ్ర ప్రజలందరికీ ఉంది. పుట్టిన రోజు శుభాకాంక్షలు. దీర్ఘాయుష్మాన్ భవ!' అని చిరంజీవి తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా పవన్‌కల్యాణ్‌కు విషెస్ తెలుపుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు. 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. ప్రజా జీవితంలో నిబద్ధతతో ఉండే నాయకుడిగా మరెన్నో మైలురాళ్లు దాటాలని ఆకాంక్షిస్తున్నా. చలనచిత్ర సీమలో తిరుగులేని కథానాయకుడిగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయన రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశిస్తున్నా' అని చంద్రబాబు పేర్కొన్నారు.



## దేశంలో దేవాలయాలన్నింటిని జాన్వీ ప్రియుడితో కలిసి చుట్టేసింది

శ్రీదేవి-బోనీకపూర్ దంపతులెప్పుడు క్రమం తప్పకుండా తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేవారు. పిల్లలు జాన్వీ కపూర్-ఖుషీ కపూర్ తో కలిసి రావడం స్వామి వారి సేవల కొలువు దీరడం అన్నది ఎప్పటికప్పుడు జరిగేది. ఏడాదిలో కనీసం నాలుగైదు సార్లైనా వెంకన్న సేవలో ఉండేవారు. అయితే శ్రీదేవి స్వర్గస్తులైన తర్వాత బోనీకపూర్ రావడం తగ్గించారు. అప్పుడప్పుడు రావడం తప్ప మునుపటిలా రావడం లేదు. అయితే కుమార్తె జాన్వీ కపూర్ మాత్రం తల్లి అనవాయితీని యధావిధిగా కొనసాగిస్తుంది. తానే సింగిల్ గా ఎన్నోసార్లు దర్శనానికి వచ్చింది. అప్పుడు బోనీకపూర్, ఖుషీ కపూర్ తో .. వాళ్లెవ్వరూ లేకపోతే తాను ఒక్కర్తే దర్శనం చేసుకునేది. అయితే అమ్మడి జీవితంలో కి ప్రియుడు శిఖర్ పహారియా వచ్చిన తర్వాత అతనితో పాటు జంటగా హాజరవ్వడం ఈ మధ్య కాలంలో జరుగుతుంది. ఆ మధ్య దేశంలో దేవాలయాలన్నింటిని జాన్వీ ప్రియుడితో కలిసి చుట్టేసింది.ఆ క్రమంలోనే తిరుపతి కూడా వచ్చింది. మరి ఇలా తరుచూ తిరుపతి రావడం ఎలా అలవాటైంది? అంటే అమ్మడు మామ్ పేరు చెప్పింది. %-%అమ్మకి వెంకటేశ్వర స్వామి అంటే నమ్మకం. తరుచూ తిరుమల వెళ్లేది. నాకూ అమ్మ వల్లే స్వామి పై భక్తి ఏర్పడింది. ఇంట్లో వాళ్లంతా పుట్టిన రోజుకు తిరుమల వెళ్లడం ఓ సెంటిమెంట్ గా మారింది. సమయం దొరికితే మెట్ల మార్గం ద్వారా కాలి నడకన వెళ

_ంటా. అలాగే ప్రతీరోజు క్రమం తప్పకుండా పూజ చేస్తా. కుదరనప్పుడు స్తోత్రాలు చదువుకుని మనసులో దండం పెట్టుకుంటా. కొత్త సినిమా షూటింగ్ మొదలైనప్పుడు స్వామి ఫోటో చూసుకుని కెమెరా ముందుకెళ్తా%-% అని తెలిపింది. ఇక జాన్వీ కపూర్ దేవర సినిమాతో తెలుగులో లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటిస్తోంది.



# పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షల వెల్లువ

నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్‌మీడియా వేదికగా శుభాకాంక్షలు చెప్పారు. ఇందులోభాగంగా నటుడు అల్లు అర్జున్ తాజాగా విషెస్ తెలుపుతూ ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. 'హ్యాపీ బర్త్‌డే పవర్‌స్టార్, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గారు అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రజల కోసం నిరంతరం శ్రమించే జన హృదయ నేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, మన పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకంక్షలని దర్శకేందరుడు రాఘవేంద్రరావు తెలిపారు. గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, ప్రజల సంక్షేమంపై మీకున్న అంకితభావం, పట్టుదల అభినందనీయం. మీరు ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గొప్ప స్నేహశీలిగా, మానవతావాదిగా ప్రజాసేవలో నిమగ్నమైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. సినీ నటుడిగా
కోట్లాది మంది అభిమానుల గుండెల్లో నిలిచిన మీ ప్రస్థానం ఒక అధ్యాయం. రాజకీయ ప్రయాణంలో మీ సహనం, పోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో మీరు వేసిన అడుగులు చరిత్రాత్మకం. ప్రజా నాయకుడిగా మీరు మరెన్నో పుట్టిన రోజులు చేసుకోవాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు కేంద్రమంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని అన్నారు. 'సంకల్పమే బలం, జనహితమే ధ్యేయంగా.. జన సంక్షేమం కోసం తపిస్తున్న జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ కొండగట్టు ఆంజనేయస్వామి కృపతో ఎల్లప్పుడూ ప్రజా సేవలో తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లురో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

# కిచ్చా సుదీప్‌తో హనుమాన్ మేకర్స్ చిత్రం



హనుమాన్'తో భారీ విజయం అందుకొంది ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ. తాజాగా ఈ సంస్థ మరో భారీ చిత్రానికి శ్రీకారం చుట్టింది. కిచ్చా సుదీప్ హీరోగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ మేరకు సోమవారం సుదీప్ పుట్టినరోజును పురస్కరించుకొని సినిమా విశేషాలను వెల్లడించారు. 'విక్రాంత్ రోణ' ఫేమ్ అనూప్ భండారీ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందనుంది. ఈ చిత్రానికి 'బిల్లారంగా భాషా -ఫస్ట్ బ్లడ్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకోనున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈమేరకు కాన్సెప్ట్ వీడియో షేర్ చేశారు నిర్మాతలు నిరంజన్ రెడ్డి, చైతన్య. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది.




# నా సినిమాపై సెన్సార్ బోర్డు ఎమర్జెన్సీ అసహనం వ్యక్తంచేసిన కంగనా రనౌత్

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ఎమర్జెన్సీ'ఇప్పటికే పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం తాజాగా మరోసారి వారం రోజులు వెనక్కి వెళ్లింది. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురావాల్సిన ఈ చిత్రం మరికొన్ని రోజులు ఆలస్యం కానుంది. ఈ సినిమాపై సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు చెప్పినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై కంగనా స్పందించారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అసహనం వ్యక్తంచేశారు. 'నా సినిమాపై కూడా ఎర్జెన్సీ విధించారు. ఇది చాలా విచారకరమైన పరిస్థితి. నేను నిరాశకు గురయ్యాను' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇక సెన్సార్ బోర్డ్‌ను విమర్శిస్తూ.. ఓటీటీలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'దేశంలోని చట్టం ఏంటంటే.. ఓటీటీలో అయితే ఎటువంటి సెన్సార్ ఉండదు.
అనూహ్యమైన హింసను, అశ్లీలతను ప్రదర్శించవచ్చు. రాజకీయంగా పలుకుబడి ఉంటే నిజజీవిత సంఘటనలను కూడా వక్రీకరించి సినిమాలు తీయొచ్చు. ఓటీటీల్లో అంత స్వేచ్ఛ ఉంటుంది. కానీ ఆ స్వేచ్ఛలో కొంచెం కూడా మాలాంటి వాళ్లకు ఉండదు. అందుకే భారతదేశ సమగ్రత, ఐక్యత చుట్టూ తిరిగే చిత్రాలను తీయడానికి మాకు అనుమతి ఉండదు. కొన్ని చిత్రాలు తీయడానికి మనలో కొంతమందికి మాత్రమే సెన్సార్‌షిప్ ఉంది. ఇది అన్యాయం' అని పేర్కొన్నారు. తాను ఆత్మగౌరవంతో ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. సెన్సార్‌బోర్డ్ సర్టిఫికెట్ ఇవ్వకపోతే తాను కోర్టులో పోరాడటానికైనా సిద్ధమేనన్నారు.





# శ్రీను వైట్ల దర్శకత్వంలో గోపీచంద్ చిత్రం విశ్వం


టాలీవుడ్ యాక్టర్ గోపీచంద్ నటిస్తోన్న చిత్రం విశ్వం శ్రీను వైట్ల దర్శకత్వంలో వస్తోంది. కొన్ని రోజుల క్రితం జర్నీ ఆఫ్ విశ్వం వీడియోను షేర్ చేయగా.. ఫన్, సీరియస్ ఎలిమెంట్స్‌తో సినిమా సాగనున్నట్టు చెప్పకనే చెబుతోంది. మళ్లీ చాలా రోజుల తర్వాత ఈ మూవీకి సంబంధించిన అప్‌డేట్‌ను టీజర్ రూపంలో అందించింది శ్రీను వైట్ల టీం. విశ్వం టీజర్‌ను మంగళవారం సాయంత్రం 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నట్టు తెలియజేస్తూ స్టైలిష్ లుక్ షేర్ చేశారు. ఇప్పుడీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌పై పాపులర్ డిస్టిబ్యూటర్ కమ్ ఎగ్జిబిటర్ వేణు దోనెపూడి పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి తెరకెక్కిస్తు?న్నారు. గింజ గింజపై తినేవాడి పేరు రాసి ఉంటుంది. దీనిపై నా పేరు ఉంది.. అంటూ ఫస్ట్ స్ట్రైక్‌లో గోపీచంద్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రంలో కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. గోపీమోహన్ స్క్రీన్ ప్లే సమకూరుస్తుండగా.. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ సారి గోపీచంద్ ఫుల్ లెంగ్త్ యాక్షన్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు అర్థమవుతోంది. చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్‌లో వస్తున్న తొలి సినిమా ఇది. ఇక ఫస్ట్ స్ట్రైక్‌లో తెగిపడటం.. తెగించగలడం క్రమాన ఫలితం.. విధాత విశ్వం అంటూ సాగే టైటిల్ ట్రాక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.

# పవన్ కళ్యాణ్ చిత్రాలపై అప్‌డేట్స్ రద్దు

### వర్షబీభత్సంతో నిర్ణయం తీసుకున్న నిర్మాతలు



పవన్‌కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని తాజా చిత్రాల అప్‌డేట్ ఇస్తామని ఆయా చిత్రాల నిర్మాణ సంస్థలు ప్రకటించిన సంగతి తెలిసిందే! తాజాగా వాటిని రద్దు చేస్తున్నట్లు తెలిపాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదలు కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. దీన్ని దృష్టిలో పెట్టుకొని నేడు విడుదల కావాల్సిన అప్‌డేట్స్‌ను క్యాన్సిల్ చేస్తున్నట్లు ప్రకటించారు. పవన్ కల్యాణ్ హీరోగా సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఓజీ' సినిమా నుంచి పవన్ పుట్టినరోజు నాడు అప్‌డేట్స్ ఇస్తామని ఇటీవల డి.వి.వి ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ప్రకటించింది. తాజాగా దాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. 'ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందుకు పడుతున్నారు. వరదల కారణంగా బర్త్‌డే కంటెంట్ రిలీజ్‌ను రద్దు చేస్తున్నాం. 'ఓజీ' సినిమా కొన్నేళ్ల పాటు సెలబ్రేట్ చేసుకునేలా ఉంటుంది. మనందరం కలిసి ఈ విపత్కర పరిస్థితులను అది?గమించి.. త్వరలోనే భారీ సెలబ్రేషన్స్ చేసుకుందాం' అని పేర్కొంది. ఈ మేరకు పోస్టర్ కూడా రిలీజ్ చేయడం లేదని తెలిపింది. వన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న పీరియాడికల్ యాక్షన్ చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈరోజు పవన్ పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. దీనిని కూడా క్యాన్సిల్ చేశారు. 'పవన్ ఫ్యాన్స్ కోసం ఓ ఆసక్తికరమైన పోస్టర్ డిజైన్ చేశాం. దాన్ని ఈరోజు రిలీజ్ చేద్దామని అనుకున్నాం. ప్రస్తుతం తీవ్రమైన వరదలతో తెలుగు రాష్ట్రాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ఈ సమయంలో పోస్టర్ రిలీజ్ చేయడం సరికాదని భావిస్తున్నాం. అందరూ అర్థం చేసుకొని మాకు సహకరిస్తారని ఆశిస్తున్నాం అని టీమ్ ప్రకటించింది. ఈ సినిమాకు మొదట క్రిష్ దర్శకత్వం వహించగా.. ఇటీవలే ఆయన ఈ సినిమా నుంచి వైదొలగినట్లు టీమ్ ప్రకటించింది. ప్రస్తుతం ఈ చిత్రం దర్శకత్వం బాధ్యతలను ఏఎం జ్యోతికృష్ణ తీసుకున్నారు. ఏ.ఎం రత్నం నిర్మాత.



# విజయవాడ-హైదరాబాద్ రహదారి పునరుద్ధరణ

**వాహనాలకు అనుమతి ఇవ్వడంతో రాకపోకలు**



అమరావతి: ఏపీలో భారీ వర్షాలు, వరదలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. ముఖ్యంగా విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు ఎంతగానో ఇబ్బందిపడ్డారు. వరదల రోడ్లపైకి రావడంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలు కూడా నిలిచిపోయాయి. దాదాపు 30 గంటల తర్వాత ఉపశమనం దక్కింది. రాకపోకలు పునరుద్ధరణ జరిగింది. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలను అధికారులు పునరుద్ధరించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద వరద ప్రవాహం తగ్గింది. దీంతో ఒక్కొకటిగా వాహనాలను అధికారులు అనుమతి ఇస్తున్నారు. గడిచిన 30 గంటలుగా జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిన విషయం తెలిసిందే. నిన్న మధ్యాహ్నం నుంచి జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై నిలిచి ఉండడంతో అధికారులు అనుమతి ఇస్తున్నారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద 12,00,642 క్యూసెక్కుల వరద





**సోమవారం 11.30 గంటలకు నమోదు**

**పులిచింతల దిగువన రికార్డుస్థాయిలో 6.3 లక్షల క్యూసెక్కుల చేరిక**

**అన్ని రిజర్వాయర్ల గేట్లూ బార్లా**

**నాగార్జున సాగర్ సమీపంలోని శివాలయం ఘాట్ వద్ద నీటి ఉద్ధృతి**

హైదరాబాద్:కృష్ణా, గోదావరి బేసిన్లలోని అన్ని ప్రాజెక్టుల్లో వరద ఉద్ధృతి కొనసాగుతోంది. అన్ని రిజర్వాయర్ల గేట్లెత్తి నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణా పరీవాహకంలో పులిచింతల, ప్రకాశం బ్యారేజీ మధ్య 6.3 లక్షల క్యూసెక్కుల వరద నీరు కృష్ణా నదిలో కలిసింది. ఇది ఓ రికార్డుగా నీటిపారుదలశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ప్రకాశం బ్యారేజీని 11 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలకు వీలుగా డిజైన్ చేయగా, కేంద్ర జలసంఘం నివేదిక ప్రకారం సోమవారం ఉదయం 11.30 గంటలకు అక్కడ 12,00,642 క్యూసెక్కుల వరద నమోదైంది. 2009లో కృష్ణాకు అత్యంత భారీ వరద వచ్చి శ్రీశైలం వద్ద 24 లక్షల క్యూసెక్కుల ప్రవాహం రికార్డయింది. ఆ సమయంలో ప్రకాశం బ్యారేజీ నుంచి గరిష్ఠంగా 11 లక్షల క్యూసెక్కులు మాత్రమే దిగువకు వదిలారు. ఆ సంవత్సరం శ్రీశైలం వెనుకజలాలు ఎగదన్ని కర్నూలు నగరం సహా పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే.

**ఎస్సారెస్పీ నుంచి విడుదలవుతున్న గోదావరి జలాలు**

శ్రీశైలం నుంచి 5.65 లక్షల క్యూసెక్కులు

ప్రస్తుతం శ్రీశైలం నుంచి 5.65 లక్షల క్యూసెక్కుల నీటిని వదలగా, ఆ నీరు నాగార్జునసాగర్ నుంచి పులిచింతలకు చేరింది. పులిచింతల నుంచి సోమవారం ఉదయం 5.65 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా.. ప్రకాశం బ్యారేజీ వద్ద 11 గంటల సమయానికి 12,00,642 క్యూసెక్కులు నమోదైంది. సాయంత్రం 4.30 గంటలకు పులిచింతల నుంచి 5.29 లక్షల క్యూసెక్కులు విడుదల చేయగా, ప్రకాశం బ్యారేజీ వద్ద 10,94,703 క్యూసెక్కులు నమోదైంది. కేంద్ర జలసంఘానికి ఉన్న గేజింగ్ స్టేషన్ల ద్వారా ఈ ప్రవాహాన్ని లెక్కగట్టి విడుదల చేశారు. గరిష్ఠంగా మున్నేరు నుంచి 3 లక్షల క్యూసెక్కులు, పాలేరు నుంచి లక్ష క్యూసెక్కుల వరకు వరద వచ్చే అవకాశమే ఉన్నా, పలు ప్రాంతాల్లో 24 గంటల్లో 50 సెం.మీ.కు మించి వర్షపాతం నమోదు కావడం, చెరువులు, కుంటలు తెగిపోవడం, కాలువలకు గండ్లు పడటం ఇలా పలు కారణాలతో పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్య రికార్డుస్థాయిలో వరద నీరు కృష్ణా నదిలోకి చేరినట్లు నీటిపారుదల శాఖ వర్గాలు పేర్కొన్నాయి.నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఉమ్మెడలో గోదావరిలో మునిగిన ఉమామహేశ్వర ఆలయం

**శ్రీరామసాగర్ గేట్లెత్తి**

గోదావరికి కూడా భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. శ్రీరామసాగర్ రిజర్వాయర్ (ఎస్సారెస్పీ) నిండటంతో గేట్లెత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. సింగూరు, నిజాంసాగర్, కడెం, ఎల్లంపల్లి, మేడిగడ్డ ఇలా అన్నిచోట్లా వరద ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎస్సారెస్పీకి 1.95 లక్షల క్యూసెక్కుల ప్రవాహం రాగా, లక్షా 63 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదిలారు.

పెద్దపల్లి జిల్లాలోని ఎల్లంపల్లి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు 32 గేట్లను సోమవారం సాయంత్రం ఎత్తారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో కడెం ప్రాజెక్టుతోపాటు వరదనీరు 5,29,347 క్యూసెక్కులు ప్రాజెక్టులోకి చేరడంతో.. అధికారులు 5,09,738 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. మధ్యాహ్నానికి ఎగువనుంచి వరద తగ్గడంతో.. 4,96,350 క్యూసెక్కుల నీటిని కిందకు వదిలారు. సాయంత్రానికి 2,63,728 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

ప్రాణహిత ప్రవాహంతో కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద సోమవారం ఉదయం 9 గంటలకు నీటి మట్టం 7.53 మీటర్లు, సాయంత్రం 11.60 మీటర్లకు చేరింది. పుష్కరఘాట్ మెట్ల నుంచి వరద ప్రవహిస్తోంది. అన్నారం బ్యారేజీ 66 గేట్లు ఎత్తి 6.87 లక్షల క్యూసెక్కులు, మేడిగడ్డ 85 గేట్లు ఎత్తి 6.79 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని సమ్మక్క సాగరం నుంచి 59 గేట్లు ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను కిందకు వదులుతున్నారు. లోతట్టు, తీర ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఏటూరునాగారం గిరిజన భవన్, వైటీసీ ఎస్ఎంహెచ్ బాలికల వసతిగృహాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. బూటారం గ్రామస్థులను ఆదివారం సాయంత్రం గిరిజన భవన్‌లోకి తరలించారు.

**అలుగుపారుతున్న డిండి జలాశయం**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాలకు దుందుభి వాగు ద్వారా 55,035 క్యూసెక్కుల వరద రావడంతో ఆదివారం అర్ధరాత్రి నల్గొండ జిల్లాలోని డిండి జలాశయం నిండుకుండలా మారింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 36 అడుగులు (2.4 టీఎంసీలు) కాగా.. పూర్తిగా నిండడంతో స్పిల్‌వే, మత్తడి గుండా దిగువకు అలుగుపారుతోంది. నల్గొండ-నాగర్‌కర్నూల్ జిల్లాల సరిహద్దు, శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై జలాశయం ఉండడంతో సందర్శకుల తాకిడి పెరిగి సందడి నెలకొంది. సోమవారం ఎగువ నుంచి 35 వేల క్యూసెక్కుల వరద రావడంతో.. మొత్తం దిగువకు పొంగిపొర్లుతోంది.

# కడెం ప్రాజెక్టును పరిశీలించిన శ్రీధర్ బాబు

**నిర్మల్,:** నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టును మంత్రి శ్రీధర్ బాబు, ఎంఎల్ఏ బొజ్జు పటేల్ పరిశీలించారు. కడెం ప్రాజెక్టులోకి కొనసాగుతున్న వరద పరిస్థితి, వరద గేట్ల ద్వారా విడుదల చేస్తున్న నీటి వివరాలు, ప్రాజెక్టు వద్ద చేపట్టిన అప్రమత్త చర్యలు వంటి పూర్తి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి ఉన్నందున ఎవరూ గోదావరి పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని మంత్రి సూచించారు.

# ఆస్పత్రుల్లో రక్షణ టీమ్‌ల ఏర్పాటు



**హైదరాబాద్:** ఆస్పత్రుల్లో రక్షణ టీమ్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో ప్రభుత్వ ఆసుపత్రులలో, మెడికల్ కాలేజ్‌లలో సెక్యూరిటీ బలోపేతంపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2008 సంవత్సరంలో రూపొందించిన యాక్ట్ 11పై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసి ఆస్పత్రి సిబ్బందికి ముఖ్యంగా మహిళా డాక్టర్లు, మహిళ నర్సింగ్ ఆఫీసర్లు , సిబ్బందికి రక్షణగా షీ టీంలతో రాత్రి సమయాలలో పెట్రోలింగ్ చేసేలా నిబంధనలు రూపొందించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అన్ని టీచింగ్ ఆస్పత్రులలో అవుట్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించడానికి చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రులలో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 10 టీచింగ్ ఆస్పత్రుల్లో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టులను నిర్మించామన్నారు. ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ చట్టం ప్రకారం గుర్తింపు పొంది ఉండాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని స్థాయిల నుండి అన్ని ఏరియా హాస్పిటల్ల వరకు ఆస్పత్రులలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లకు అనుసంధానం చేయాలన్నారు. భద్రతపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలన్నారు.

ఆస్పత్రి వైద్య శాఖ అధికారులు, స్థానిక పోలీసులు సమన్వయం చేసుకొని భద్రతను బలోపేతం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఆస్పత్రులలో మహిళ డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది భద్రతపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలపై హాస్పిటల్ సేఫ్టీ కమిటీని నియమించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనల మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో హాస్పిటల్స్ సేఫ్టీ కమిటీ భద్రతాపరమైన నియమాలను రూపొందించాలని మంత్రి సూచించారు. ఈ నెల సెప్టెంబర్ 14వ తేదీ లోపు రిపోర్టు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఆస్పత్రి వైద్యులు నర్సులు భద్రతలో భాగంగా నమోదైన కేసులను యాక్ట్ 11 ఆఫ్ 2008 ప్రకారం రిజిస్టర్ చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను వెంటనే సమర్పించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు.ఉమ్మడి 10 జిల్లాల ప్రతిపాదికన ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి కేసుల విచారణ వేగవంతం అయ్యేలా కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. హోం శాఖ, వైద్య ఆరోగ్యశాఖ విడివిడిగా సంయుక్తంగా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి ఆసుపత్రిలో సెక్యూరిటీ హౌజ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రజారోగ్యం , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి, రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఎస్పీఎఫ్ అధికారి త్రినాథ్ పాల్గొన్నారు.



# వైఎస్ చిత్రపటానికి రేవంత్ నివాళి

**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయనకు నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో వైఎస్సార్ చిత్రపటానికి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ మేరకు వైఎస్ఆర్ ఫొటోను ట్విట్టర్‌లో పోస్ట్ చేస్తూ సిఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ’పేదల హృదయాల్లో తడి ఆరని సంక్షేమ సంతకం, తెలుగు ప్రజల మనసుల్లో అభిమానపు ప్రతిరూపం’ డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా ఘన నివాళి అని సిఎం రేవంత్ తెలియజేశారు. కాగా, ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, దివంగత నేత వైఎస్ఆర్ 2009 సెప్టెంబర్ 2న ఆంధప్రదేశ్ లో రచ్చబండ కార్యక్రమానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. నల్లమల్ల అడవిలో పావురాల గుట్ట వద్ద హెలికాప్టర్ కూలిపోవడంతో వైఎస్ మరణించిన విషయం తెలిసిందే.

# 192 గ్రామాలకు రవాణా బంద్

**575 కి.మీ. మేర ధ్వంసమైన 464 రోడ్లు**

**రూ.421 కోట్ల నష్టం**

**దెబ్బతిన్న మిషన్ భగీరథ పైపులైన్లు**

**మరమ్మతులకు మంత్రి సీతక్క ఆదేశాలు**



**భారీ వర్షాలతో గ్రామీణ రోడ్లు తీవ్రంగా దెబ్బతిని జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. 192 గ్రామాలకు రవాణా స్తంభించింది. వర్షాలతో 464 పంచాయతీరాజ్ రహదారులు 575.29 కి.మీ. మేరకు దెబ్బతినగా రూ.421.60 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఆ శాఖ అంచనా వేసింది.**

హైదరాబాద్: భారీ వర్షాలతో గ్రామీణ రోడ్లు తీవ్రంగా దెబ్బతిని జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. 192 గ్రామాలకు రవాణా స్తంభించింది. వర్షాలతో 464 పంచాయతీరాజ్ రహదారులు 575.29 కి.మీ. మేరకు దెబ్బతినగా రూ.421.60 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ఆ శాఖ అంచనా వేసింది. ఈ రోడ్లకు అనుసంధానంగా ఉన్న రోడ్లు, భవనాలశాఖ దారులు సైతం దెబ్బతిన్నాయి. వీటి తాత్కాలిక, శాశ్వత మరమ్మతులకు అవసరమైన నిధుల ప్రతిపాదనలను నివేదించింది.

నిలిచిన నీటి సరఫరా వరదలతో 1,400 చోట్ల మిషన్ భగీరథ సరఫరా పైపులు దెబ్బతిని రూ.80 కోట్ల మేర నష్టం వాటిల్లింది. దీంతో ఆవాసాలకు నీటి సరఫరాలో ఆటంకం ఏర్పడింది. మరోవైపు సబ్‌స్టేషన్లలోకి నీళ్లు చేరడంతో విద్యుత్ సరఫరా నిలిపివేసిన కారణంగా పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి విడుదలకు అంతరాయం తలెత్తింది. నీటి పంపింగుకు అవసరమైన విద్యుత్ లేక 5,700 గ్రామాలకు నీటి సరఫరాలో సమస్యలు తలెత్తాయి. హుటాహుటిన సబ్‌స్టేషన్లను పునరుద్ధరించి 2 వేల ఆవాసాలకు నీటి సరఫరా చేపట్టారు. మిగిలిన చోట్ల ప్రత్యామ్నాయ పద్ధతుల్లో సరఫరా చేశారు. నిర్మాణ ఒప్పందం ప్రకారం పైపులైన్లు దెబ్బతిన్నచోట కంపెనీలే పదేళ్లపాటు మరమ్మతులు నిర్వహించాలి. ఈ మేరకు వెంటనే పనులు చేపట్టాలని గుత్తేదార్లను రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశించారు.

సోమవారం

మహబూబాబాద్ జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు వెళ్లిన మంత్రి సీతక్క ఎప్పటికప్పుడు శాఖాధిపతులు, ఇతర అధికారులతో మాట్లాడుతూ నివేదికలు తెప్పించుకున్నారు. పంచాయతీ రోడ్ల విషయంలో, తాగునీటి సరఫరా విషయంలో వీలైనంత త్వరగా మరమ్మతులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అంటువ్యాధులు తలెత్తే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించాలని సూచించారు.